సంపుటి : 6
సంచిక : 1
ఏప్రిల్ : 2006

రచన
ఇంటింటిపత్రిక

పేజీలు : 100
వెల :
రూ. 20/-

ముఖచిత్రం : **శ్రీరామనవమి** చిత్రకారుడు : **బాలి**

చిరునామా:1-9-286/3, విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర), హైదరాబాద్-500044. ఫోన్:(ఆ):27071500 (ఇ): 27077599
*email : rachanapatrika@hotmail.com, talpasai@rachana.net* *www.rachana.net*

సంపాదకీయం..... 5

## కథలు

ఉగాది పురస్కారం కథ : యింటికి దీపం
- ఎలక్ట్రాన్ ... 13

కథాపీఠం :: నిమజ్జనం - ఎల్.ఆర్. స్వామి ... 25

ఆసరా - వారణాసి నాగలక్ష్మి ... 38

ఇంద్రప్రస్థంలో సీమంతం - విజయశ్రీ ... 58

అనగనగా ఒక మంచి కథ ::
మురళీ - ఏప్రిల్ ఒకటీ - 'ఆనందకృష్ణ' ... 64

కథాప్రహేళిక :: బోడి ఎల్లావు (చాలా పెద్ద కథ)
- ముప్పిడి ప్రభాకరరావు ... 73

అనగనగా ఒక మంచి కథ ::
సావిత్రి - పి.వి. రాజమన్నారు ... 82

## అక్కడక్కడక్కడా

ఉగాది, ఏప్రిల్ ఒకటి కార్టూన్లు

## ప్రత్యేక రచన

అంతేలే వృద్ధుల బ్రతుకులు
- పి.ఎస్. రావు ... 50

## శీర్షికలు

ఉత్తర రచన ... 6

అమెరికా ఆటవెలది కబుర్లు - నిశాపతి ... 7

అమెరికా కీలుబొమ్మ పదాలు - డా. వేద ... 7

పజిలింగ్ పజిల్ ... 8

నిర్వహణ : సత్యం మందపాటి

మూడు ప్రశ్నలు - ఒకే సమాధానం ... 11

సాహితీవైద్యం - వసుంధర ... 68

## సీరియల్ రచనలు

వీర విక్రమార్కము (అను)
బొమ్మలు చెప్పిన కథలు - పాలెపు బుచ్చిరాజు... 21

కలలు కాజేయకు... - శ్రీఉదయిని... 29

ఆ తోటలో ఆరాధనాలయం - వసుంధర... 52

అమెరికాలక్షేపం - వంగూరి చిట్టెన్ రాజు... 90

వచ్చే సంచికలో...

అనువాద కథ :: **షెర్లాక్ : ఎం.టి. వాసుదేవన్ నాయర్**

కథాప్రహేళిక కథ :: **బ్లేడు ముక్క : జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి**

## సలహాదార్లు

కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా



## మార్కెటింగ్

శాండిల్య మార్కెటింగ్
5-4-670, నాంపల్లి స్టేషన్ రోడ్,
హైదరాబాద్-500001
ఫోన్:24614641, 24602491

**సంపాదకుడు**

వై.వి.యస్.ఆర్.యస్.తల్పశాయి

**అసోసియేట్ ఎడిటర్**

'హంసలేఖ'

***The Only Magazine Administered by Writers***



రచనాభిమానులైన
పాఠకులకు, రచయితలకు,
పంపిణీదారులకు, ప్రకటనకర్తలకు

# ఉగాది + శ్రీరామనవమి

శుభాకాంక్షలు!

**161**

**ఈ పత్రిక మీది! మీ అభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!**

# ఉత్తర రచన



ఫిబ్రవరి 'రచన' ముఖచిత్రం, భానుమతి రామకృష్ణగారి ఫోటో చాలా బావున్నాయి. ఆమె గురించిన సంపాదకీయం, ఆమె కథలు, పొత్తూరి విజయలక్ష్మిగారి ప్రత్యేక కథ "అత్తగారూ - స్వర్గంలో సీరియెస్సూ', బహుమతి పొందిన "తెరవు" కథ, కొ.కు.గారి వ్యాసం, అర్నాద్ గారి గురించి కవన శర్మగారి వ్యాసం బావు న్నాయి. భానుమతిగారికి నివాళి ఘటించిన ఈ సంచిక చిరస్మరణీయమైనది.

అసలు ఈ సంచిక ఏదో ప్రత్యేక సంచిక లాగే అనిపించింది. పోటీలో గెలుపొందిన / ప్రచురణకు స్వీకరించిన కథల జాబితాను, కథల పోటీ ఫలితాల్ని సకాలంలో వెలువరించటం అభినందనీయం. విజేతలకు అభినందనలు.

'తెరవు' కథలో ప్రారంభం, ముగింపు మార్చి వుండాల్సింది. రావుగారి మాటలు ఆ తర్వాత తెలియజేసిన అతడి వ్యక్తిత్వానికి, స్వభావానికి సరిగ్గా సరిపోయేలా లేవు. కథలో చెప్పదలచుకున్న విషయం మరింత స్పష్టంగా, సూటిగా చెప్పుండవచ్చుననిపిస్తుంది.

అతడు ఏ పరిస్థితుల్లో ఒక చిన్న అమ్మాయిని తోడుగా, సహాయకారిగా స్వీకరించాడో అది స్పష్టంగా చెప్పాల్సిన అవరం వుంది. అట్లాగే ఆ పాప పట్ల అతడి ఆదరణను కథ ముగింపులో హడావిడిగా చెప్పించడం బాగాలేదు. ముగింపు కూడా వసుంధరలో వచ్చిన మార్పును సక్రమంగా వ్యక్తం చేయలేకపోయింది. "రేపట్నుంచీ మంగ నాతోనే వుంటుంది. నాకు సాయంగా ఆ బాబుగారిచ్చింది నేనూ ఇస్తా" అనటంలో వసుంధరలో వచ్చిన మార్పు స్పష్టంగా అర్థం కాదు.

పసిపిల్లల్ని పనిలో పెట్టుకోకూడదనేది చట్టం. పసిపిల్లల కడుపులు ఖాళీగా వుంచ కూడదని, వాళ్ళకు సరైన పోషకాహారం, ఆరోగ్యం, చదువు అందించాల్సిన అవసరం వుందని ప్రభుత్వం గుర్తించదు. అందుకు తగిన వాతావరణాన్ని కల్పించదు. ఇట్లాంటి పరిస్థితుల్లో ఒంటరి వాడైన రావుగారు మంగను ఆదరించి, కడుపు నిండా తను వండుకున్నదే పెట్టి, ఆ అమ్మాయికి చదువు చెప్పటం అనే విషయం కథలో ప్రధానమైనది. ఆహారం కల్పించడం, చదువు నేర్పించడం వసుంధర కూడా చేస్తుందా అంటే... ఆమెకు నిజానికి ఉద్యోగిని కాబట్టి తీరిక సమయం తక్కువ. కాబట్టి మంగ ఆమెతో ఎక్కువ సమయం గడపటం కుదరదు. చదువు నేర్చుకోవటానికి కూడా అవకాశాలు తక్కువే. ఆర్థిక వసతి, మంచి చేయాలన్న తపన వున్న వసుంధర ఆ అమ్మాయితో పని చేయించు కోకుండానే (బాలకార్మిక చట్టం గురించిన ఆమె ఆదర్శాలకు అభిప్రాయాలకు అనుగు ణంగా) స్కూలుకు (కాన్వెంటుకు వద్దులెండి) పంపటానికి ఏర్పాట్లు చేసి, కూలీ డబ్బుల్ని పాప వాళ్ళమ్మకు ఇచ్చినట్లయితే బావుండేదేమో.

పాత్రలు మాటలు, చర్యలు, ఆలోచనలు ఏవైనా వాళ్ళ స్వభావానికి వ్యతిరేకంగానో, సందేహాత్మకంగానో వుండడం మంచికథ లక్షణం కాదు కదా. తిరగరాయాల్సిన ఒక మంచి కథ "తెరవు".

**- కె.యన్. బాలాజీ** (పలమనేరు)

"ఇది తప్పంటారా?" కథలో శైలజ చేసింది ఏ మాత్రం తప్పు కాదు. వంటరితనం ముఖ్యంగా వయసు మళ్ళిన తరువాత - ఒక శాపం. అది అనుభవించిన వాళ్ళకే తెలుస్తుంది. సాంఘిక నాటకాల పరిణామం గురించి మూర్తిగారి వ్యాసం బాగుంది. ఎవరు ఎన్ని చెప్పినా నాటకాలు కేవలం మధ్యతరగతి ఉద్యోగస్థులకే పరిమితం అయ్యాయి. సరదా కోసం తప్ప కమిట్‌మెంట్ లేదు. అందువల్ల జాతీయస్థాయి గుర్తింపు అంత సులభం కాదు. కథానిలయం ప్రచురించిన తొలి తెలుగు కథల పుస్తకం పోస్టేజితో పాటు 50 రూపాయలు ఎక్కువ అనిపిస్తున్నది.

**- కె. రామారావు** (హైదరాబాద్)

ఫిబ్రవరి 'రచన'లో శ్రీమతి భానుమతిగారి హాస్యకథలు బావున్నాయి. ఎన్నో ఏళ్ళ క్రితం ఆమె కథలన్నీ చదివాను. అపుడు చదివి నప్పుడు చాలా బావున్నట్టు అనిపించాయి. ఇప్పుడు చదివినప్పుడు పాపం అత్తగార్ని అంతగా ఆటపట్టిస్తూ వ్రాయాలా?! అనిపించింది.

భానుమతిగారు బహుముఖప్రజ్ఞాశాలి ఆమె పోయారని వినగానే ఎంతో బాధగా అన్పించింది. 'స్వాతి' వారపత్రికలో నేను అడిగిన ప్రశ్నను ఉత్తమ ప్రశ్నగా ఎంచి నాకు ఆమె పాడిన పాటలు కాసెట్ (ఆడియో కాసెట్ భానుమతి పాటలు) బహుమతిగా పంపించారు. అపుడు ఎంతగా ఆనందించానో చెప్పలేను. ఇపుడు కూడా ఆ పాటలు టేప్‌రికార్డ్‌లో వింటూ ఉంటాను. పాత పాటలంటే ప్రాణం. పాడటం వినడం కూడ.

**- అల్లంరాజు లక్ష్మి** (థానా)

మార్చి 'రచన' అందినది. చాలా కుతూహలంతో, శ్రద్ధతోనూ చదివిన నాకు అనిపించిన విషయం : మొత్తం కథలన్నీ బాగున్నాయి. కాని తమాషా - కథాపీఠం కథ కన్నా, కథాప్రహేళిక కథ కన్నా, సిలికానాంధ్ర-రచన పోటీలో 5000, 1000 రూపాయలు బహుమతులు పొందిన కథల కన్న కథల పోటీలో సాధారణ ప్రచురణకు తీసుకొన్న కథలు, శ్రీ ఎ. సుబ్బారావుగారి కథ *'రవి దశ అనంతరం'* కథ బాగున్నది. కొద్దిగా నిడివి ఎక్కువ అనిపించినా ఆ విషయం చెప్పడానికి అంత నిడివి తప్పదేమో అని కూడా అనిపించింది. రచయిత శ్రీ సుబ్బారావుగారికి నా నమస్కారాలు.

- కే.వేం. విజయలక్ష్మి (మహాడ్)

భానుమతి స్మృతి అంకిత సంచికగా వచ్చిన ఫిబ్రవరి 'రచన', ఆమె వ్యక్తిత్వానికి ధీటుగా బహుముఖ రచనలతో అలరించింది. పొత్తూరి విజయలక్ష్మిగారు 'అత్తగారూ-స్వర్గంలో సీరియెస్సూ' భానుమతి అత్తగారిని మరోసారి జ్ఞాపకం చేసి గిలిగింతలు పెట్టింది.

కవనశర్మగారి అర్నాద్ పరిచయం సమగ్రంగా ఉంది.

సంపాదకీయంలో ప్రతిష్ఠాత్మక సంచిక రూ. 100/-లు పంపితే పంపుతామ న్నారు. లోపలి పేజీలలో ఆ సంచిక అయిదు ప్రతులే ఉన్నట్లు ప్రకటించేరు. సీతారామ్మూర్తి గారి బహుమతి కథ 'తెరవు' ఒక విభిన్న కోణాన్ని ఆవిష్కరించింది. రచనకి అభినందనలు.

**- లతిక** (విశాఖ)

*(ఆ సంచిక ఐదు సంచికల పెట్టు అని మాత్రమే! కాపీలు చాలానే ఉన్నాయి - సం॥)*

***ఆవు పాలు ఇచ్చును.***
***బ్రాహ్మలు దీనిని గోమాత అంటారు.***
***ఇది సాధు జంతువు***
***ప్రజలు దీనిని వినమ్రంగా పూజిస్తారు.***
***అందుకే ఈ ఆవు కథ –***

# బోడి ఎల్లావు




**పాఠకవర్యులారా!**
**కథాప్రహేళికలో కలం పెట్టండి!!**

- 'కథాప్రహేళిక'లో ప్రకటింపబడే కథల మీద రెండు పేజీలకు మించని విశ్లేషణలు పంపాలి.
- బహుమతి పొందిన రెండు విశ్లేషణలకు చెరొక నూటపదహారు రూపాయలు విలువచేసే కథా సంకలనాలను అందజేయడం జరుగుతుంది.

**కూపను జతచేయడం మరువకండి!**

**ముగింపు తేది : 10 - 6 - 2006**

అది పుట్టి పెరిగింది మాదిగపల్లిలో – సుబ్బడి ఇంట్లో – బలిసిన మేక కన్నా కాస్త పెద్దది. మిగత ఆవుల కన్న కాస్త చిన్నది.

ఆ ఊరిలో, ఊరి పొలిమేరల్లో అది దూకని కంచె లేదు. మేయని చేను లేదు. మనుషుల ఆనూపానూ దానికి బాగా తెలుసు. చేలో ఓ మూల పడి మేస్తూ మరో మూల రైతు రాకను పసిగట్టి మేకలా ఓ గెంతు గెంతి తోక ఏరియల్‌లా పైకి నిలబెట్టి పరుగు లంకించుకుంటే ఇక దాన్ని అందుకోగల మొనగాడు ఆ ఊరి మొత్తం మీద ఏ ఒక్కడూ కనిపించడు.

ఆ ఆవుపెయ్యి ఎన్ని ఆగడాలు చేసినా అదంటే అందరికీ ముద్దు. దాని రూపం అలాంటిది. దానికి కొమ్ములుండవు. రాగి రంగు మేను మీద తెల్లని తెలుపు వెంట్రుకల్తో ఎక్కడా మచ్చలేని ఎల్లావు అది. దాన్ని చూడగానే ఓ సుపరిచిత రూపం కళ్ళ ముందు రూపుదిద్దుకుని ఆ మరుక్షణమే దానిని 'బాపన బోడి ఎల్లావు' అంటారు.

బోడి ఎల్లావు బహు సాధు జంతువు.

అది ఎవరినీ ఏమీ చేయదు. వీధిలో ఏ పసిపాప ఎదురొచ్చినా అది తప్పుకు పోతుందే తప్ప కొమ్ము విసరదు. కొమ్ము విసరడానికి అవి లేకపోయినా గిట్టలున్నాయి గదాని పసిపాపల్ని తొక్కదు. ఆగి తప్పుకుని వెళ్తుంది. ఇంత బుద్ధిమంత తనం దీనికి ఎలా వచ్చిందని ఎవరైనా ప్రశ్నిస్తే "ముద్ర పాలతో పెట్టిన విద్య" అని నవ్వుతూ చెబుతారు కాస్త ఛలోక్తి తెలిస్తే. అయితే ఊరి జనం దాన్ని 'బోడి ఎల్లావు' అంటారు.

సుబ్బడు మాత్రం దానిని 'బాపన బోడీ' అంటాడు.

ఉన్నట్టుండి ఆ బోడి ఎల్లావు చూలు కట్టింది. చూలు కట్టాక కొంత చియ్యబట్టింది. దాని పొట్ట లావయి కొత్త రూపంలో కొత్త అందాన్ని పుంజుకుంది.

అది చూలు కట్టిందని సుబ్బడి ఇంట్లో తెలిసి అందరూ సంబరపడిపోయారు. సుబ్బడయితే ఈ 'బోడికి' కడుపు జేసిందెవరాని ఫకాళించి నవ్వేడు. ఆ నవ్వులో ఏ ఆనంద ముందో, ఏ తృప్తి వుందో, ఏ ఎగతాళి వుందో అంతా ఆ సుబ్బడికే తెలియాలి.

సుబ్బడికి బోడి ఎల్లావు మీద ఇప్పుడు కాస్త శ్రద్ధ పెరిగింది. ఉదయం లేవగానే కుడితి పెట్టడం. సాయంత్రం పొలం నుండి వచ్చిన దానికి తవుడూ చిట్టూతో పాటు ఉడికిన ఉలవలు కలిపి దాణా పెట్టడం, చేల గట్ల మీంచి పచ్చగడ్డి కోసి తేవటం – అన్నీ చేస్తున్నాడు.

బోడి ఎల్లావు దాని తొలీతలో కర్రి గిత్తను వేసింది. తొలీత గనుక అది పాలు అంతంత మాత్రమే ఇచ్చింది. దాని పొదుగు కూడ అంతంత మాత్రమే వుంది. అయినా సుబ్బడి కుటుంబానికి అదిచ్చే పాలు ఎక్కితిక్కలయ్యేవి. అందుకని అదేసిన కర్రి దూడకు సుబ్బడు సరిపడానే తల్లిపాలు వదిలేవాడు. తల్లిపాలు బాగా కుడిచిన కర్రిదూడ మాంచి నిగారింపుతో ఆ పేటలోని ఇళ్ళముందున్న వాకిళ్ళలో ఛెంగు ఛెంగున గంతులు వేసేది. మాదిగ పల్లెలోని పిల్లగాళ్ళకది గొప్ప కనువిందయ్యేది. పిల్లలు దాని వెనుక బడి తరిమి పట్టుకుని ముద్దాడేటప్పుడు అది ముందుకు దూకి వీధుల్లోంచి, ఇళ్ళ సందుల్లోంచి, ఆ పక్క గొందుల్లోంచి ఛెంగున ఎగురుతూ పోతుంటే సందుల్లోని పందులు బెదిరేవి. కోళ్ళు రెపరెపలాడి పైకెగిరి తాటిపాకల మీద పడేవి. ఇళ్ల కప్పులు తొక్కేసేవి. జరవిగినదేమిటో అర్థంకాక వీధి కుక్కలు భొయ్యని మొరిగేవి. కొన్ని నెలల వరకూ అక్కడ ఇదే సందడి.

బోడి ఎల్లావు మరల చూలు కట్టింది. ఈసారి ఓ బొల్లి దూడకు తల్లయింది. గోధుమ రంగు వొంటికి తెల్లమచ్చలతో ముచ్చటగా వుంది. ఈసారి కూడా కోడి దూడనే వేసింది. దాని తొలీతలో కన్నా మలీతలో పాలు కాస్త మెరుగ్గా ఇస్తోంది. మరింత చియ్యబట్టి పొదుగు ఇంకాస్త పెద్దదై – అచ్చమైన గోవులా నిండుగా వుంది.

ఓ గొడ్డున్న వేళావిశేషమా అన్నట్లు సుబ్బిడి ఇంట్లో తన మనవడు ఎదిగొచ్చాడు. వాడికి చక్కటి చదువబ్బింది. మనవరాలు సమర్తాడింది. మంచి సంబంధాలు వస్తున్నాయి. అయితే సుబ్బడు దానికి ఇప్పట్లో పెళ్ళి తోకతో

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

ముప్పిడి ప్రభాకరరావు

# అనగనగా ఒక మంచి కథ...



# సావిత్రి

పి.వి.రాజమన్నారు

"అయితే ఎన్నిదినాలీదొంగచాటు?"

"అబ్బ! దొరికిన కొంతసేపు నీ ప్రశ్నలతోనే గడుపుతామనుకున్నావా?"

"మీకేమిమరి. మగవారు, అంతగా బయలుపడినా, చాగంటివారి అబ్బాయి దుడుకువాడని కొందఱు, మతిలేనివాడని కొందఱు, ఏదో కొద్దిగా గొప్పగా విమర్శించి సర్దుకుంటారు. ఇక నా దౌర్భాగ్యపు జన్మకేమంటారు? వెధవముండ తిని కూర్చుండక దిక్కుమాలిన పనులు చేయడానికి మొదలుపెట్టిందని దూషిస్తారు: అవమానిస్తారు. వెలివేస్తారు."

"ఉపన్యాసాలివ్వడం కూడా నేర్చుకొన్నావే. కాని, నీ మాటలు నేను పూర్తిగా వినుటలేదు సుమా. ఈ గుడ్డి ఆముదపు సెమ్మె వెలుతురు చీకట్లో సగము కోపముతో అదరుచున్న నీ పెదవిని, ఒక్కమారు తళుక్కుమని మెరసి మరల అంధకారములో లీనమైపోవు నీ చూపులను, చూచి ఆనందించుచున్నానే గాని"

"మీ కవిత్వంతోనే నా బుద్ధిన్నీ, హృదయాన్నీ అన్నిటినీ మీ వశం చేసుకున్నారు. నా సర్వం మీ కర్పించేసినాను కదా. ఇకనెందుకీ యర్ధరాత్రి సంకేతాలు. ఈ అభిసారికా జీవనము ఎన్నాళ్లు? ఈ మాలవాని కొంపలో చీమ చిటుక్కుమనిన గుండెలు దడదడ కొట్టుకొనుచు గడుపు కొంత కాలములో నిజముగ ఎట్టి ఆనందం అనుభవిస్తున్నాము."

"సావిత్రీ! నేను వచ్చునప్పుడే అనుకున్నాను ఏదో యనర్థం సంభవిస్తుందని, పురోహితుడి కొడుకు చుట్ట కాలుస్తూ ఎదురైనాడు. కాని, నీవు చదువుకున్నదానవు గదా. ఈ కుగ్రామములో పూర్వ సంప్రదాయములు, సంఘమును ఎట్లు పిశాచాలవలె చుట్టుకొని ఉన్నవో ఎఱుగుదువుగదా. ఎఱిగియు నీ విట్లు పిచ్చిదానివలె దొంగచాటు, అభిసారికత్వము అని దెప్పిపొడిచిన సబబుగా ఉన్నదా? రేపటి నుంచీ మీ యింటికే వచ్చి పండుకోమన్నావా?"

"ఆఁఆఁ ఎంతమాటన్నారు? ఏమి! ఏమి! ఇంత మోసము కూడా ఉండునా. ఈ అభాగ్యపు పర్యవసానము కొఱకా నా సర్వస్వమును గోలుపోతిని. నా మానము, నా దేహము, నా ఆత్మ, నా ప్రేమ అంతయు మీకు ధారపోసితినే. నన్ను అర్ధాంగలక్ష్మిగ చేపట్టెదననిన పలికిన పలుకులన్నియు నాటకములోని నటుల వాక్యములవంటివే యయినవా."

"సావిత్రీ! ఏమి యీ ప్రవాహము, నేనేమోగాని, నీవు మాత్రము ఏ సంజీవరావో, ఏ మైలవరం స్త్రీ పాత్రధారుడులాగో ఏకగ్రీవంగా మాట్లాడుతున్నావు."

అని రామమోహనరావు మొగము చిట్లించుకొని జేబీ నుండి సిగరెట్టు దీసి, ముట్టించెను. సావిత్రి విశాలనేత్రములు అశ్రుపూరితములాయెను. పెదవులు అదరుచుండెను. వేళ్ళచే చీర చెరగు కొసను మెలివెట్టుచు తన ప్రియుని వంక చూచెను. ఆ చూపులో నిందారోపమున్నది, ధైర్యమున్నది. రామమోహనరావు ఒక్కమారు ఆ చూపు గ్రహించినంతనే మనసు చలించెను. మరల నా వంక చూడలేదు. సిగరెట్టు వడివడిగా కాల్చివేయుచుండెను. కర్తవ్యము సుగమ్యము గానప్పుడు అట్లొనర్చుట యతనికి వాడుక.

ఎప్పటికో యొక నాటికి ఈ యనర్థము వాటిల్లునని యత దెఱుగును. ఈ సమస్యను సాధింపవలసిన కాలము వచ్చునని తెలుసును. కాని ఇంతత్వరగా వచ్చునని ఊహింపలేదు. కొంతలెక్క పొరబాటైపోయినది. ఎంత గడుసువారికైనను అనుమానించనప్పుడు కష్టస్థితి తటస్థమైన ఎదుర్కొని సాధించుట సులభము గాదు. అందున రామమోహనుడంత గడుసువాడు గాడు.

రామమోహనరావు అన్న దేవరపేట కరణము చాగంటి రామశేషయ్యగారి యేక పుత్రుడు. చాగంటి వారికి కరణీకము భూములేగాక జిరాయితీ భూములు సైతము ఆ గ్రామములో ఉన్నవి. పలుకుబడి ఎక్కువగా గలవారు. రామమోహనుడు ఏకపుత్రుడగుటచే తలిదండ్రుల చనువునకు బాత్రుడైనను, చెడ్డవాడని పేరింకయు బడయలేదు, బి.ఏ. జూనియరులో రాజమహేంద్రవరము కాలేజీలో చదువుకొనుచుండెను. నాతి స్థూలకాయుడు. ప్రత్యేకముగ వర్ణించుటకు జాలకపోయినను, మొత్తము మీద సుందరుఁడనియే చెప్పవచ్చును. సిగరెట్లు, కాఫీ హోటల్లు మొదలైన నాగరీకపు దురాచారములు రాజమహేంద్రవరములో అభ్యసించినాడుగాని ఇతర మార్గములో నింకను బ్రవేశింపలేదు. తండ్రి యనిన కొంత భయము. తల్లి యనిన చనువుతో జేరిన యలక్ష్యభావము. నవీన యౌవనులవలె సంఘసంస్కార కౌతూహల ప్రదర్శన కొంత గలదు. వీరేశలింగంగారి గ్రంథములు చదివినట్లు నటించుటయు గలదు.

వేసవి కాలపు సెలవుల కాసంవత్సరము తలిదండ్రుల పోరుబడలేక గ్రామ వాసమున కంగీకరించెను. మొదటి నాలుగు రోజులు కాలము గడుపుటయే దుస్సాధ్యముగ నుండెను. కాని అయిదవ నాటి నుండియు కొత్త యాసక్తి జనించుటకు కారణముగలిగెను. ఆనాడు సావిత్రిని గాంచెను.

సావిత్రి కీర్తిశేషులైన రంగాచార్యుల వారి పుత్రిక, బాలవితంతువు. తల్లి అచ్చమ్మ

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*